ప్రథమంలో 56.. ద్వితీయంలో 66..

- బాలికలదే పైచేయి - ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలు గత నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం విడుదల చేశారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో 56 శాతం మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలకు సంబంధించి ఉమ్మడి జిల్లా 8వ స్థానంలో, రెండో సంవత్సరం ఫలితాలకు సంబంధించి పదో స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సర ఇంటర్మీడియట్ పరీక్షలకు 29,772 మంది విద్యార్థులు హాజరు కాగా 16,638 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సర పరీక్షలకు 14,480 మంది బాలురు హాజరుకాగా 7,170 మంది, 15,292 మంది బాలికలు హాజరుకాగా 9,468 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 50గా, బాలికల ఉత్తీర్ణత శాతం 62గా నమోదైంది. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 26,980 మంది విద్యార్థులు హాజరుకాగా 17,719 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,045 మంది బాలురు హాజరుకాగా 7,644 మంది, 13,935 మంది బాలికలు హాజరుకాగా 10,075 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 59గా, బాలికల ఉత్తీర్ణత శాతం 72గా నమోదైంది. విద్యార్థులు రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు సంబంధించి మే 6 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు ఆర్ఐఒ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలను మే 24 నుంచి జూన్ 1 వరకూ నిర్వహించనున్నారు.

గురుకుల కళాశాలల్లో ఉత్తీర్ణత ఇలా...

ప్రథమ సంవత్సరంలో ఎపి రెసిడెన్షియల్ కళాశాలలు జిల్లాలో రెండు ఉండగా సగటున 83.89 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా బనవాసి రెసిడెన్షియల్ కళాశాలలో 96.94 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు 14 ఉండగా వాటిలో 75.11 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా కర్నూలు బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ కళాశాలలో 95.15 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మూడు ఉండగా 62.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా శ్రీశైలం గిరిజన సంక్షేమ కళాశాలలో 86.54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బిసి రెసిడెన్షియల్ కళాశాలలు రెండు ఉండగా 91.98 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా నెరవాడ బిసి రెసిడెన్షియల్ కళాశాలలో 94.06 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ప్రథమ సంవత్సర ఫలితాలు ఇలా..

బాలుర హాజరు	14,480
ఉత్తీర్ణత	7,170
ఉత్తీర్ణత శాతం	50
బాలికల హాజరు	15,292
ఉత్తీర్ణత	9,468
ఉత్తీర్ణత శాతం	62
మొత్తం హాజరు	29,772
మొత్తం ఉత్తీర్ణత	16,638
ఉత్తీర్ణత శాతం	56

ద్వితీయ సంవత్సర ఫలితాలు ఇలా..

బాలుర హాజరు	13,045
ఉత్తీర్ణత	7,644
ఉత్తీర్ణత శాతం	59
బాలికల హాజరు	13,935
ఉత్తీర్ణత	10,075
ఉత్తీర్ణత శాతం	72
మొత్తం హాజరు	26,980
మొత్తం ఉత్తీర్ణత	17,719
ఉత్తీర్ణత శాతం	66

కుండపోత వాన

- నీట మునిగిన పంటలు
- తడిసి పాడయిన ధాన్యం

ప్రజాశక్తి-విలేకరులు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున ఉరుముల, మెరుపులతో కూడిన కుండపోత వాన కురిసింది. దీంతో పలు పంటలు నీట మునిగాయి. కళ్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తడిసి పాడయ్యాయి. జిల్లాలోని 17 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా ఎమ్మిగనూరు మండలంలో 108.2 మిల్లీమీటర్లు, అత్యల్పంగా ఆదోనిలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సరాసరిన 27 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కర్నూలు నగరంలో బుధవారం తెల్లవారుజామున ఉరుముల, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి పలు ప్రాంతాల్లో చెట్లు నేలవాలాయి. మురుగుకాలువల్లోని మురుగు నీరు ప్రవహించింది. రాజ్‌విహార్, కృష్ణానగర్, కొత్త బస్టాండ్ కెసి కెనాల్ వంతెన, ఓల్‌టౌన్‌లో రోడ్లపై నీరు ప్రవహించాయి. ఎమ్మిగనూరులో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శివారు కాలనీలు జలమయమయ్యాయి. గోనేగండ్ల మండలంలో తెంపి కళ్లాల్లో ఆరబోసిన దాదాపు 500 క్వింటాళ్ల మిర్చి తడిసి పాడయింది.

గోనెగండ్లలో నీటిలో తేలిన మిరప

ఎమ్మిగనూరులో కుంభవృష్టి

- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

-విద్యుత్ సరఫరాకు అంతరాయం - జలదిగ్బంధంలో శివారు కాలనీలు

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరులో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఒక వైపు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు, మరోవైపు మెరుపు స్థాయిలో వర్షం. వాతావరణంలో చోటు చేసుకున్న అనూహ్య మార్పులు రైతన్నలను కంటతడి పెట్టిస్తున్నాయి. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట పలుచోట్ల నీటిపాలైంది. రూ.లక్షల పెట్టుబడి వర్షార్పణమైంది. బుధువారం తెల్లవారుజామున రెండు గంటలకు ఎన్నడూ లేని విధంగా అతి భారీ శబ్దంతో ఉరుములు, మెరుపులతో కుంభవృష్టి కురిసింది. రాత్రి రెండు గంటల నుండి ఉదయం ఎనిమిది గంటల వరకు ఎమ్మిగనూరు పట్టణం అంధకారంలో ఉంది. రూరల్ ప్రాంతంలో అనేక గ్రామాలు సాయంత్రం వరకు కూడా విద్యుత్ అంతరాయం కొనసాగింది. సెల్లార్ లో ఉన్న దుకాణాలు నీట మునిగాయి. 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గంటన్నర సేపు కురిసిన భారీ వర్షానికి ప్రజలు ఇంట్లో ఉండి ఉరుములు, మెరుపుల శబ్దానికి భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుడికల్ చెరువు పొంగి పొర్లడంతో పొలాల్లోకి నీరు చేరింది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో విత్తనాలు తడిసిముద్దయ్యాయి. మున్సిపల్ నీటి సప్లై కు అంతరాయం కలిగింది . ఆదోని బైపాస్ రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బంక్ మూడు అడుగుల నీటితో ఉండడంతో పెట్రోల్ బంక్ మూసివేశారు.

ఎమ్మిగనూరులో జలమయమైన కాలనీలు

మిర్చి రైతును ముంచిన వాన

- అకాల వర్షానికి కళ్లంలోని మిరప నీటిపాలు

- రూ.లక్షల్లో నష్టపోయిన రైతులు

గోనెగండ్ల : గోనెగండ్ల మండల పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన వాన ముంగారి పంటల సాగుకు మేలు చేస్తుందని కొంతమంది హర్షం వ్యక్తం చేస్తుంటే మరోపక్క ఆరుగాలం శ్రమించి పండించి కళ్ళంలో ఆరబోసిన మిరప పంటను వాన ముంచేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాల్లో సుమారు 6 సెంటీమీటర్ల వాన కురిసింది. మండల పరిధిలోని కులుమాల గ్రామంలో రైతులు రాజేష్ ఆనంద్ కాశి నడిపి రంగస్వామి కురువ లింగన్న చంద్ర నాగన్నలతో పాటు సుమారు 20 మంది రైతులు తమ పొలాల్లో పండించిన మిరప పంటను తెంపి కళ్ళంలో ఆరబోశారు. వర్షంనీరు పారి కళ్ళంలో ఆరబోసిన మిరప పంటను ముంచేయడంతో పాటు మిరప నీటిపై తేలియాడుతూ వంకల పాలైంది. కష్టపడి శ్రమించి చీడపీడలను తట్టుకొని పండించిన పంట మార్కెట్లో ధర బాగా ఉండటంతో ఇంకొద్ది రోజుల్లో తమ శ్రమకు తగ్గ ఫలితంగా లభించబోతుందని ఆశించిన తరుణంలో ఈఅకాలవర్షంతో తమ కష్టం మొత్తం నీటిపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టి రెండున్నర ఎకరాల్లో సాగుచేసిన మిర్చి పంటను తెంపి కళ్ళంలో ఆరబోశామని ఆకాల వర్షానికి పంట వంకలపాలైందని కులమాల గ్రామానికి చెందిన రాజేష్ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోత కూలీల ఖర్చులు సుమారు 50 వేలకు పైగా వచ్చాయని సుమారు 30 క్వింటాళ్ల పంట నీటి పాలైందని తమ పరిస్థితి దిక్కు తోచడం లేదని వాపోతున్నారు.

ప్రభుత్వం మిరప రైతును ఆదుకోవాలి

- ఆనంద్, మిర్చి రైతు, కులుమాల గ్రామం

ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టి రెండు ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశాను. దిగుబడి బాగా వచ్చింది. కోత కోసిన మిర్చి పంటను కళ్ళంలో ఆరబోశాను. కోత ఖర్చులు సుమారు 40 వేల దాకా వచ్చాయి. ధర కూడా బాగా ఉండడంతో కష్టానికి ఫలితం దక్కుతుందని ఆశించాను రాత్రి కురిసిన అకాల వర్షానికి నోటి కందిన పంట మొత్తం నీటి పాలైంది. నాతోపాటు సుమారు 20 మంది రైతులు పంట నష్టపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన మిరప రైతులను ఆదుకోవాలి.

ఉత్సాహంగా యువగళం...

- మంత్రాలయం నియోజకవర్గంలో జననీరాజనం

-సమస్యలు వింటూ ముందుకు సాగిన లోకేష్

ప్రజాశక్తి-మంత్రాలయం/కోసిగి రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంత్రాలయం నియోజకవర్గంలో బుధవారం ఉత్సాహంగా సాగింది. 81వ రోజు పాదయాత్ర కోసిగి శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. ప్రజలు నీరాజనాలు పలికారు. వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. పాదయాత్ర దారిలో కోసిగికి చెందిన వలస కూలీలను చూసి యువనేత లోకేష్ చలించిపోయారు. కోసిగికి చెందిన 20మంది వలసకూలీలు గుంటూరువెళ్లి మిర్చి కోత పనులు చేసుకొని ఒక వాహనంలో తిరిగివస్తుండగా లోకేష్ వారిని పలకరించారు. స్థానికంగా పనుల్లేక 3నెలలు పనులకోసం గుంటూరు వెళ్లి వస్తున్నామని వారు చెప్పారు. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించలేని చెత్త ప్రభుత్వం రాజ్యమేలుతోందని యువనేత మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వలసలు వెళ్లే అవసరం లేకుండా పంటలకు సాగునీరందించి స్థానికంగానే పనులు లభించేలా చేస్తామని భరోసా ఇచ్చారు. మార్గమధ్యంలో పొలాల్లోకి దిగి పలువురు రైతులను పలకరించిన యువనేత వ్యవసాయంలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందుల పాలుజేస్తోందని తెలిపారు. రాబోయే టిడిపి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గురురాఘవేంద్ర బసలదొడ్డి ఎత్తిపోతల పథకాన్ని యువనేత పరిశీలించారు. కరెంటు బిల్లులు, నిర్వహణ నిధులు విడుదల చేయకుండా ఈ పథకాన్ని మూలనబెట్టడంపై మండిపడ్డారు. గ్రామానికి 8 కిలోమీటర్ల దూరంలో తుంగభద్ర నది ఉన్నా గ్రామానికి తాగు, సాగు నీరు అందడం లేదని డి.బెళగల్ గ్రామస్తులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ పాలనలో తమ గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుష్కలంగా నీరందేదని, నేడు మోటార్లు పనిచేయక, నీరందక, వ్యవసాయం నష్టదాయకంగా మారిందని లచ్చుమర్రి గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వివరించారు. లచ్చుమర్రి క్రాస్ వద్ద రైతులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమై వారి కష్టాలు తెలుసుకున్నారు. మిరప రైతులను ఆదుకుంటామని, టమాటో రైతులను ఆదుకోవడానికి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్, టొమాటో వాల్యూ చైన్ ప్రాజెక్టు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న ఎమ్మెల్యే కుటుంబం ఎప్పుడైనా ముఖ్యమంత్రిని కలిసి రైతులను ఆదుకోవాలని కోరారా? అని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం లచ్చుమర్రి శివార్లనుంచి ప్రారంభమైన పాదయాత్ర మాధవరం శివార్లలోని విడిది కేంద్రానికి చేరుకుంది. బుధవారం మొత్తంగా 15.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి ప్యాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి.నాయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దివాకర్‌రెడ్డి, ఎన్.రమాకాంత్ రెడ్డి, మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు, వెంకటేష్‌స్వామి, చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, నరసింహా, చిదానంద పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నారా లోకేష్

మిర్చి రైతులతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాధనం వృధా

పట్టించుకోని జాతీయ రహదారుల శాఖ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ఆటోనగర్ నుండి సంతోష్ నగర్ వరకు హైవే రోడ్డు ప్రక్కన కాల్వ ఫుట్‌పాత్ వంకర టింకరగా, ఎగుడు దిగుడుగా నాసిరకంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం చూస్తుంటే జాతీయ రహదారుల శాఖ ఉన్నదా లేక రద్దు చేశారా?అని అనుమానం వస్తుంది. కాంట్రాక్టరే ఇంజనీర్ గా మారి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిసింది. హైవేకు సంబంధించిన సర్వీసు రోడ్డు పక్కన కాలువ ఉన్న విషయం తెలియక, రాత్రి సమయాల్లో అందులో పడి గాయాల పాలయ్యారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. స్థానికులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి కాలువ, ఫుట్పాత్ నిర్మించాలని గతంలో కోరాం.కేంద్ర ప్రభుత్వానికి టోల్గేట్ చార్జీలు,పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం తప్ప ప్రజాధనం వృధాను కాపాడాలనే శ్రద్ధ లేదనిపిస్తుందన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని నాసిరకం పనులపై చర్య తీసుకొని నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగేటట్లు, ప్రజాధనం వృధా కాకుండా చర్యలు తీసుకోవాలి.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి-మద్దికేర : ప్రతిశిశువు , గర్భిణీలు క్రమం తప్పక వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా సూచించారు. మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నగేష్ , శ్రీలక్ష్మీల ఆదేశాల అనుసారం బుధవారం హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా స్థానిక సచివాలయాల పరిధిలోని వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలను సందర్శించి వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకత వాటి వల్ల నివారించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించారు. ఈ క్రమంలో స్థానిక పత్తికొండ స్వామి పీర్ల చావడిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలకు వ్యాధిని టీకాలు గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని గుడ్లు, ఆకుకూరలు, పాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తారని , రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఏ గర్భిణి జన్మనిస్తూ మరణించకూడదని ఏ శిశు జన్మిస్తూ మరణించకూడదని సూచించారు. అధిక ప్రమాద సంకేతాలు ఉన్న గర్భిణీలు వైద్యులచే ప్రత్యేక పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, ప్రకాష్ రావు, హెల్త్ ప్రొవైడర్లు అంజలి, మంజుల , హెల్త్ సెక్రటరీలు లక్ష్మిదేవి సువర్ణ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిర్ పోర్ట్ సుందరీకరణ పనులను వేగవంతం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో సుందరీకరణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎయిర్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఏర్పాట్లను ,ఎయిర్ పోర్ట్ ముఖ ద్వారం వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు పనుల పై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్‌కో వారి ఆధ్వర్యంలో చేయిస్తున్న ల్యాండ్ స్కేప్ , మొక్కలకు సంబంధించిన డిజైన్లను పరిశీలించి ఆమోదించామని పేర్కొన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న ప్రదేశాలలో పూలమొక్కలతో ఏర్పాటు చేస్తున్న డిజైన్లను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ విద్య సాగర్, గ్రీన్ కో ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన

వసతి దీవెన ద్వారా రూ. 36.57 కోట్లు జమ

జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో జగనన్న వసతి దీవెన ద్వారా 37918 విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ. 36.57 కోట్లు జమ చేసిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, బిసి కార్పొరేషన్ ఇడి నాగేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్ కుమార్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబిహాపర్వీన్ తదితరులు ఆ కార్యక్రమాన్ని వీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి సంక్షేమం కింద 9195 మంది విద్యార్థులు ఉండగా, 8268 మంది తల్లుల ఖాతాల్లో రూ.8.85 కోట్లు జమ చేశామన్నారు. ఎస్‌టి సంక్షేమం కింద 640 మంది విద్యార్థులు ఉండగా, 567 మంది తల్లుల ఖాతాల్లో రూ. 61.57 లక్షలు జమ చేశామన్నారు. బిసి సంక్షేమం కింద 20214 మంది విద్యార్థులు ఉండగా, 18360 మంది తల్లుల ఖాతాల్లో రూ. 19.46 కోట్లు, కాపు సంక్షేమం కింద 758 మంది విద్యార్థులు ఉండగా, 729 మంది తల్లుల ఖాతాలల్లో రూ. 73.30 లక్షలు జమ చేయాల్సి ఈబిసి కింద 2041 మంది విద్యార్థులు ఉండగా, 1882 మంది తల్లుల ఖాతాలల్లో రూ.2.00 కోట్ల జమ చేశామన్నారు. ముస్లిం మైనారిటీ కింద 4945 మంది విద్యార్థులు ఉండగా, 4479 మంది తల్లుల ఖాతాలల్లో రూ.4.78 కోట్ల జమ చేశామన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కింద 125 మంది విద్యార్థులు ఉండగా, 112 మంది తల్లుల ఖాతాలల్లో రూ.12.22 లక్షల జమ చేశామని జాయింట్ కలెక్టర్ వివరించారు.

జగనన్న వసతి దీవెన పంపిణీ కార్యక్రమంలో జెసి నారపరెడ్డి మౌర్య, సిద్దారెడ్డి రేణుక

నైట్ వాచ్ మెన్ నియామకాలు చేపట్టాలి

ప్రభుత్వపాఠశాలల్లో నియామకానికి సంబంధించి వెంటనే వాచ్ మెన్లనునియామకం మే 1 తేది నుండి అమల్లోకి వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియామకాలు వెంటనే ఐఎంఎంఎస్‌యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. కాని ఇప్పటివరకు నియామకాలు చేయలేదన్నారు. రేపటిలోగా గురువారం నాటికి నియామకాలు పూర్తి చేయాలన్నారు. ఈ విషయంపై నిర్లక్ష్యం ప్రదర్శించిన ఎంఇఒలపై విద్యాశాఖ కఠినచర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. వేతనంగా నెలకు రూ.6 వేల చొప్పున టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ నుంచి చెల్లించాలన్నారు.

ఉపాధ్యాయుల నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎల్లప్ప

ప్రవీణ్ ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ ప్రకాష్ పై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. ఆయన పర్యటనల పేరుతో ఉపాధ్యాయులను వేధించడమే కాకుండా అక్రమ సస్పెన్షన్లకు పూనుకుంటున్నారని పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక ఏ క్యాంపు మాంటిస్సోరి పాఠశాల వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిల్లా చైర్మన్ గోకారి , సెక్రటరీ జనరల్ గట్టు తిమ్మన్న, డిప్యూటీ సెక్రటరీ జనరల్ మరియానందం, కోశాధికారి ఆర్.సేవాలాల్ నాయక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప జయరాజు, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, రాష్ట్ర కౌన్సిలర్ యెహోషువ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జిల్లాల పర్యటనలు పేరుతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు సరిగ్గా పనిచేయడం లేదంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా సస్పెండ్‌లకు పూనుకున్నారన్నారు. పాఠశాలలకు సకాలంలో పాఠ్య పుస్తకాలను, నాణ్యమైన జివికె కిట్స్ అందించని అధికారులపైన నాణ్యమైన గుడ్లు, చిక్కీలు సరఫరా చేయని కాంట్రాక్టర్ల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉపాధ్యాయులను వేధించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

27వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం అందిస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్యెల్యే, ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 27 వార్డ్ 69వ సచివాలయం పరిధిలోని అబ్బాస్ నగర్‌లో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్యెల్యే వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డ్ కార్పొరేటర్ పల్లె శారద, రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ శ్వేతారెడ్డి, కల్లూరు సింగిల్‌విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి, ఎపి వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి కోసం దేవర మహోత్సవం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి, కుటుంబ

గ్రామీణ ప్రాంతాల్లో ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమాలను మరిచి పోకుండా, గ్రామంలో శాంతి కోసం, మంచి పంటలు పండడానికి ఈ దేవర కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. బుధవారం మంత్రి స్వగ్రామమైన గుమ్మనూరులో సర్పంచి లక్ష్మీదేవి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మారెమ్మ అవ్వ దేవర నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి కుంభాలను మేళతాళాలతో వెళ్లి మారెమ్మ అవ్వకు పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ నిర్వహించిన కుంభం మహిళలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడారు. గ్రామంలో ప్రజలంతా ఒక కుటుంబంలాగా ఈ దేవర నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేవర సందర్భంగా గ్రామంలో చిన్ననాటి మిత్రులను, స్నేహితులను ఆప్యాయంగా కలుసుకోవడం మరుపురాని ఘట్టమన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలైన తాగునీటి కొరత రానివ్వకుండా చూసుకుంటున్న సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు. మనిషి ఎంత ఎదిగినా స్వగ్రామంపై మమకారం ఉంటుందన్నారు. నేడు తన పేరు కన్నా ముందు గుమ్మనూరు ఊరు పేరు రావడం తన అదృష్టమని చెప్పారు. మంచి వర్షాలు కురిసి పాడిపంటలు, దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ప్రజలు మెచ్చే విధంగా అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఎంపిపి భర్త జూటూరు మారయ్య, ఏరూరు రంగస్వామి పాల్గొన్నారు.

చేనేతల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ విజయలక్ష్మి

ప్రజాశక్తి - ఆదోని

కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్ర మౌళి

అనేక పథకాలు ప్రవేశపెట్టి చేనేతల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్మన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసిపి నాయకులు బడిగింజల చంద్రమౌళి తెలిపారు. బుధవారం పట్టణంలో తొగటవీర క్షత్రియుల ఆహ్వానం మేరకు శ్రీచౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ నేతన్న నేస్తం అందరికి అందుతున్నాయా తదితర విషయాలపై చర్చించారు. చేనేత అనుబంధ కళాకారులకు కూడా వైఎస్ఆర్ నేతన్న నేస్తం వర్తింపజేయాలని కోరారు. తొగటవీర క్షత్రియ సేవా సంఘం ఆదోని అధ్యక్షులు పెరుమార్ల రామచంద్రప్ప, ప్రధాన కార్యదర్శి కడబూరు పూడూరు రాజగోపాల్, గూడ గ్యానప్ప, పూడూరు సుజాత, మేకల పంకజాక్షి, పలువురు మహిళా తోగటవీరులు, కర్నూలు లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య, సిబ్బంది కిషోర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

- డిఎంహెచ్ఒ రామ గిడ్డయ్య

ప్రజాశక్తి - హొళగుంద

అధికారులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య తెలిపారు. బుధవారం మండలంలోని నెరణికి గ్రామంలో ఆయన పర్యటించారు. గత రెండు రోజుల క్రితం నెరణికి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు వాంతులు, విరోచనాలతో ఆలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్సలు పొందారు. సమాచారం అందుకున్న ఆయన గ్రామానికి వచ్చి ప్రజలతో, వైద్య సిబ్బందితో మాట్లాడారు. విరోచనాలు ఎందుకయ్యాయని, తాగునీటి వల్లా, లేదా ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సక్రమంగా రావడం లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన ఫోన్ ద్వారా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. వైద్య సిబ్బందికి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చికిత్స చేయాలని తెలిపారు. ప్రథమ వైద్యాధికారి న్యూటన్ పాల్గొన్నారు.

కోడుమూరు కేంద్రంగా చేనేత బోర్డు ఏర్పాటు చేయాలి

- సిపిఎం బృందం - మగ్గం నేస్తే రోజు వారీ కూలి రూ.150
- ఆర్థిక ఇబ్బందుల్లో చేనేత కుటుంబాలు - చేనేతలను ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - నందవరం

చేనేతలతో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

చేనేత కార్మికుల కోసం వెంటనే కోడుమూరులో చేనేత బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గద్వాల కేంద్రంగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే అవకాశం ఉండదని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బుధవారం నాగలదిన్నె గ్రామంలో చేనేత కుటుంబాల జీవన స్థితిగతుల గురించి సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గద్వాల కేంద్ర బోర్డుపై పని చేసిన అక్కడి యాజమాన్యం బెంగళూరులో నూతన టెక్నాలజీతో మార్కెట్లలోకి చీరలను తీసుకొచ్చిందని తెలిపారు. ఎమ్మిగనూరు, కర్నూలు, కోడుమూరు, నాగలదిన్నె, గోనెగండ్లలో పని చేసే కార్మికుల పని దినాలు తగ్గి ఆర్థికంగా కుదేలయ్యారని చెప్పారు. ఒక్క నాగలదిన్నె గ్రామంలోనే 370 చేనేత కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఆ కుటుంబాలకు సరైన సమయంలో ముడి సరుకు అందించకపోవడంతో పనులు లేక వలస వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. రోజూ కష్టపడినా కేవలం రూ.150లు మాత్రమే సంపాదించే పరిస్థితి ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో దుర్భర జీవితాలను గడపాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. ప్రభుత్వాలు మారినా చేనేతల జీవితాలు మాత్రం మారడం లేదని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రూ.24 వేలు ఆర్థిక సహాయం అందించినా చేనేత కార్మికులకు ఎక్కడికి సరిపోవని, అప్పు తెచ్చుకొని జీవనం గడపాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. చేనేతలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ముడి సరుకును తక్కువ ధరకు అందించి చేనేతల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చేనేతలకు సరైన ధర లేకపోవడంతో చేనేత వృత్తిని వదిలి, దూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. చేనేతలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కోడుమూరు కేంద్రంగా చేనేత బోర్డును ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు నెలకు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు గురు శేఖర్, హనుమంతు, దేవపుత్ర, చేనేత సంఘం నాయకులు ఎల్లేష్ పాల్గొన్నారు.

మృతదేహాలపై రాజకీయాలు చేసిన వారా దేశభక్తులు : సిపిఎం

2019లో పుల్వామాలో వీర జవాన్ల మృతదేహాలపై రాజకీయం చేసి లబ్ధి పొందిన బిజెపి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశభక్తులా అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి ప్రశ్నించారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వామపక్షాలు ప్రచార భేరి ఉద్యమాన్ని చేపట్టాయన్నారు. బుధవారం నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో సిపిఎం మండల నాయకులు దేవపుత్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలపై విసిగి వేసారిన ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. పుల్వామాలో ఉగ్రవాదుల దాడిలో 40 మంది జవాన్లు చనిపోయిన తర్వాత పాకిస్తానీ బూచి చూపించి పాకిస్థాన్‌ను తరిమికొట్టాలంటే బిజెపి లాంటి పార్టీ అవసరమని ప్రజలను నమ్మించి ఎన్నికల లబ్ధి పొందిన నరేంద్ర మోడీ అసలు రంగు బయటపడిందని విమర్శించారు. ప్రస్తుతం జమ్మూకాశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సత్యపాల్ మాలిక్ 'ద వైర్‌'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చాలా స్పష్టంగా పుల్వామా ఘటనకు కారకులు బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ అని కుండలు బద్దలు కొట్టినట్టు స్పష్టం చేశారన్నారు. ఉగ్రవాదుల దాడులు జరుగుతాయని తెలిసి కూడా పెద్ద సంఖ్యలో సైనికులను రోడ్డు మార్గం ద్వారా పంపడం ప్రభుత్వం చేసిన నేరమని మాలిక్ తెలిపారని వివరించారు. ఆ రోజు సైనికులు విమానాలను సిద్ధం చేయాలని చెప్పినా హోం మంత్రిత్వ శాఖ నిర్ద్వంద్వంగా తిరస్కరించిందని చెప్పారు. రోడ్డు మార్గం ద్వారానే పోయేలాగా చేసి ఉగ్రవాదుల దాడుల్లో 40 మంది బలి కావడానికి కేంద్ర ప్రభుత్వం కారణమైందని విమర్శించారు. ఇలాంటి ద్రోహానికి పాల్పడిన బిజెపికి దేశంలో పరిపాలన చేసే హక్కు లేదని, బిజెపిని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం కావాలని, బిజెపిని తరిమికొట్టాలని కోరారు. సత్యపాల్ మాలికే కాదు సైనిక ప్రధాన ఉన్నతాధికారిగా రిటైర్డ్ అయిన వ్యక్తి ఆ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారని తెలిపారు. ఇప్పటికే కులం, మతం పేరుతో బిజెపి ప్రజలపై దాడులు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న బిజెపి, కార్మికులు, రైతుల హక్కులను కాలరాస్తున్న బిజెపి, జర్నలిస్టులపైనా, రచయితలపైనా దాడులు చేస్తున్న బిజెపి దేశంలో పాలించే నైతిక హక్కు కోల్పోయిందని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు, గురుశేఖర్, స్థానిక నాయకులు ఎల్లేష్, స్వామి దాసు, పెద్దయ్య, రవి, కొండన్న, నాగేష్, సంతోష్, శ్రీరాములు, నల్లన్న పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి మరింత కసిగా పనిచేస్తాం

- ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సలహాల మేరకు వైసిపి అభివృద్ధికి మరింత బాధ్యతతో పని చేస్తానని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న గుమ్మనూరు నారాయణ తెలిపారు. మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా నియమితులైన గుమ్మనూరు నారాయణను బుధవారం ఎంపిడిఒ సుధాకర్ రాజు ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరి సహకారం ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడడానికి అందరి సహకారం అవసరమని తెలిపారు. వైసిపి అభివృద్ధికి చేసిన కృషి వల్ల నేడు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి దక్కిందన్నారు. మంత్రి జయరాం సహకారంతో ప్రజలకు ఏ అవసరం వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఇఒఆర్‌డి సంజన్న, ఎపిఒ మాధవ శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, నాగభూషణం, సిసింద్రీ, నరేంద్ర, జయరాం నాయక్, సుధీర్, సురేంద్ర, నరసింహులు, రామాంజిని పాల్గొన్నారు.

గుమ్మనూరు నారాయణను సన్మానిస్తున్న మండల కార్యాలయ సిబ్బంది

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో 3వ రోజు 'గడపగడప మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న' నిర్వహించారు. 360 గృహాలను సందర్శించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు నవరత్నాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, వీధి దీపాలు, డ్రెయినేజీ, రోడ్లు సమస్యలపై ఆరా తీస్తూ ప్రతి గడపకు ఎమ్మెల్యే తిరిగారు. సచివాలయం నిధులు రూ.20 లక్షలతో ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ కాలువలు, సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యేతో పాటు మండల ప్రత్యేకాధికారి పర్యటన

'గడపగడప మన ప్రభుత్వం'లో భాగంగా మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేతో పాటు మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. అక్కడ అంగన్వాడీ, సచివాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులు పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మండల కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ మండల అధ్యక్షులు గురునాథ్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఎంపిపి అధ్యక్షులు బడాయి దానమ్మ, పంపాపతి, సర్పంచి ధనలక్ష్మి, ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంఇఒ శివరాములు, ఎఒ పాపిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాగ మల్లయ్య, ఇఒఆర్‌డి జనార్ధన్, హౌసింగ్ బోర్డు అధికారి తిప్పన్న, విఆర్ఒ చిన్న ఈరన్న, ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

దళిత కాలనీ సమస్యలు పరిష్కరించండి : కెవిపిఎస్

దళిత కాలనీ సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప, నాయకులు మహారాజు, వీరేశ్ ఎమ్మెల్యేకు కాలనీ సమస్యలను వివరించారు. దళిత కాలనీలో సిసి రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. దళితులకు ప్రత్యేకంగా శ్మశాన స్థలాన్ని కేటాయించాలని కోరారు.

యువగళం విజయవంతానికి ధన్యవాదాలు

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్రను విజయ వంతం చేసిన టిడిపి నాయకులకు, కార్య కర్తలకు, ఎన్‌టిఆర్, జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులకు టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ, ఎపి స్టేట్ ఫుడ్ కమిషన్ మాజీ మెంబర్ గుడిసె కృష్ణమ్మ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆమె ఆదోనిలో విలేకరులతో మాట్లాడారు. బీసీలు, రైతులు, ఎస్సీలు, మహిళలు, మైనారిటీ వర్గాలకు చెందిన వారు పెద్దఎత్తున తరలివచ్చి సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. నారా లోకేష్ సావధానంగా విని అధికారంలోకి వచ్చిన వెంటనే కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి గౌరవాన్ని పెంచుతామన్నారు. ట్రాఫిక్, పారిశ్రామిక, బైపాస్ రహదారి, నీటి సమస్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాదీ ఖానా అసంపూర్తి ఇలా అనేక సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారన్నారు. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే చేసిన అవినీతి, అక్రమాలపై, భూ కబ్జాలు తదితర వాటిని లేవనెత్తారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అవినీతి, భూకబ్జాలు మానుకొని ఆదోని అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని కోరారు.

'నీటి ఎద్దడి నివారణకు కృషి'

ప్రజాశక్తి - హొళగుంద

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా దిడ్డి కాలనీ నుంచి అయోధ్య నగర్ వరకు ప్రత్యేకంగా నాలుగు ఇంచుల పైపులైన్ ఏర్పాటు చేసినట్లు సర్పంచి చలువాది రంగమ్మ తనయుడు పంపాపతి, మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతేడాది వేసవిలో ఇక్కడ తాగునీటి సమస్య ఉండేదని తెలిపారు. ప్రజల విన్నపం మేరకు సమస్యను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని, నిధుల కొరత వల్ల పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించలేపోతున్నామని తెలిపారు. నిధులు విడుదలయితే ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

విత్తనాల ప్యాకింగ్‌ను

విత్తనాలు అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు : జెడిఎ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విత్తనాలను అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మండలంలో విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల విక్రయదారులకు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే సీజన్‌లో అన్ని రకాల విత్తనాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. పత్తి, మిరప విత్తనాలు అందుబాటులో ఉంటాయని, ఎలాంటి అపోహలూ లేకుండా రైతులు తీసుకోవాలని చెప్పారు. పత్తి, మిరప విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, బ్లాక్‌లో అమ్మడం చేస్తే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని, రైతులకు కచ్చితంగా విత్తనాలు కొన్న వెంటనే బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు కూడా జాగ్రత్తగా విత్తనాలను చూసి బిల్లులను కచ్చితంగా అడిగి తీసుకోవాలని కోరారు. అనంతరం అజాత అగ్రిటెక్, పత్తి విత్తనాల ప్రాసెసింగ్‌ను, ప్యాకింగ్‌ను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి రఘు, ఎఒ, వ్యవసాయ సంచాలకులు ఆదోని ఎం.గిరీష్, జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, ఆనందరెడ్డి, పాడేగల్ మురళీ, ఎఒ పి.పాపిరెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల పట్ల మొండి వైఖరి తగదు : ఫ్యాప్టో

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధ్యాయుల పట్ల ఎడ్యుకేషన్ చీఫ్ సెక్రటరీ మొండి వైఖరి తగదని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. బుధవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సస్పెండ్ చేయడం అక్రమమన్నారు. ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంలో విద్యా వ్యవస్థను నడిపించేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఫ్యాప్టో నాయకులు బి.నాగరాజు, భాస్కర్, నాగరాజు, జీవిత, గాదిలింగప్ప, శ్రీనివాసులు, సుంకన్న, రామాంజనేయులు, సుధాకర్, రంగన్న, నరసింహులు, మహదేవప్ప, రాఘవేంద్ర, మధు, తిక్కస్వామి, బీరప్ప, ఉరుకుందప్ప, వీరచంద్ర యాదవ్, సునీల్ రాజ్ కుమార్, రమేష్, రంగనాయకులు, నారాయణ, ఉరుకుంద పాల్గొన్నారు.

కుల వృత్తిని కాపాడుకుందాం

- దీక్షలు మొదలుపెట్టిన మంగలి కులస్తులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదాయం కోసం ఇతరులు బార్బర్ షాపులు నెలకొల్పడం వల్ల కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న తాము ఆర్థికంగా నష్టపోతున్నామని, తమ వృత్తిని కాపాడాలంటూ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఈరన్న, గౌరవాధ్యక్షులు రంగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మంగళ అనంత ఆంజనేయస్వామి ఆలయం ముందు శిబిరంలో దీక్షలు ప్రారంభించారు. పట్టణంలో సుమారు 350 బార్బర్ షాపులను మూసివేసి మంగలి కులస్తులు దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని పట్టణంలో ఇప్పటికే ఇతర కులస్తులు మసాజ్, బార్బర్, మేకప్ దుకాణాలు నెలకొల్పి తమ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. దశాబ్ద కాలంగా క్షవరం చేస్తూ జీవనాధారం చేసుకొని జీవిస్తున్న తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, పోలీసుల దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. అన్ని కుల సంఘాల మద్దతు తమకు ఉందని వివరించారు. ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. దీక్ష శిబిరానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కునిగిరి నీలకంఠ మద్దతు ప్రకటించారు. నాయీ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ఎస్ఎం.నాగరాజు, నాయకులు వడ్డేమాన్ ఈరన్న, గోవిందు, కోశాధికారి నాగరాజు, సభ్యులు శేఖర్, మునిస్వామి, బసవరాజు, శ్రీనివాసులు, అశోక్ ఉన్నారు.

కూలి రేట్ల పెంపు పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని రైల్వే గూడ్స్ షెడ్‌లో పని చేసే హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపు పట్ల ఆ యూనియన్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వ్యాపారుల సంఘం నాయకులతో హమాలీల తరఫున చర్చలు సఫలమయ్యాయి. ఈ సందర్భంగా ప్రకాష్ జైన్ మాట్లాడారు. ఫర్టిలైజర్ బస్తాకు గతంలో రూ.3.75 పైసలు నుంచి రూ.4.15, సిమెంట్ బస్తా రూ.4.50 నుంచి రూ.5లకు కూలి పెంచేలా ఒప్పందం జరిగిందన్నారు.

'వెలుగు'లో అవినీతిని అరికట్టండి

- రత్న సంఘం మహిళలు

ప్రజాశక్తి - కౌతాళం

పొదుపు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాల్సిన వెలుగు అధికారులు, వారే అవినీతికి పాల్పడితే తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని మండలంలోని కరణి గ్రామానికి చెందిన రత్న గ్రామ సంఘం మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం వెలుగు కార్యాలయం ముందు మహిళలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ సంఘం రుణం మొత్తం రూ.62 వేలను బ్యాంకులో తమ ఖాతాకు జమ చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులను గతంలో ఉన్న సిసి హేమంత్ కుమార్, విఒఎ శ్రీరాములు రూ.40 వేలను శ్రీనిధి ఖాతాకు బదిలీ చేశారని చెప్పారు. రత్న సంఘం అప్పు ఇప్పటికీ రూ.22 వేలు ఉన్నట్లు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము శ్రీనిధి కింద రుణం తీసుకోవాలనుకుంటే పాత బకాయి చెల్లిస్తే వస్తుందని సిసి, విఒఎ చెబుతున్నారని అన్నారు. తాము మొత్తం రుణం చెల్లించామని నిలదీసినట్లు తెలిపారు. ఈ డబ్బులను శ్రీనిధికి ట్రాన్స్‌ఫర్ చేశామని, త్వరలోనే రుణం చెల్లిస్తామని శ్రీరాములు ఒప్పుకున్నారని చెప్పారు. తమకు జరిగిన అన్యాయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రత్న గ్రూప్ సభ్యులు ఉరుకుందమ్మ, నాగలక్ష్మి, నర్సమ్మ, లక్ష్మి, తాయమ్మ, సుశీలమ్మ, ఈరమ్మ, ఉల్లిగమ్మ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

పాస్ పోర్ట్ పోయినది

నాపేరు ఉస్తేపల్లి వెంకట రమణయ్య, తండ్రి పేరు ఉస్తేపల్లి నారాయణ సెట్టి, ఇంటి నెంబర్ 87/1277-A-1, ఫ్లాట్ నెం:6, సాయి ప్రశాంత్ ఆర, ఇంజనీర్స్ కాలనీ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా భారతీయ పాస్‌పోర్ట్‌ను ఇల్లు మారుతుండగా పోగొట్టు కున్నాను. నా పాస్ పోర్ట్ నెంబర్ L 8714550, ఎవరికైనా దొరికిన యెడల కింది నంబర్ కు సంప్రదించి ఇవ్వగలరని కోరుతున్నాము.

IN THE COURT OF THE SPECIAL MOBILE MAGISTRATE: KURNOOL
I.A.17/2023 IN O.S. 109/2023

C.Satya Narayana. ...Petitioner

Vs

Attuluri.Vinay Kumar S/o A.Ramaswamy, 39 ys, Hindu, Business, shop No. 3, Mayuri heights, King Market, Kurnool. ...Respondent No.2

NOTICE TO RESPONDENT NO.2

పై అర్జీదారుడు మీపై దావా దాఖలు చేసి రెండవ రెస్పాండెంట్ అయిన మీ యొక్క స్థిరాస్థిని జప్తికోరినాడు. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడమైనది. మీకు ఎలాంటి అభ్యంతరాలు వున్నచో పై కోర్టు ఎదుట 16-06-2023వ తేది ఉయదం 10 గంటలకు హాజరై తెలుపుకోనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(BY ORDER OF THE COURT)

వాయిదా తేది: 16-06-2023

T.ESWAR BABU,
Advocate for Petitioner,
Kurnool.
Cell: 9440291045

IN THE COURT OF THE SPECIAL MOBILE MAGISTRATE: KURNOOL
O.S. 94/2023

K.Swathi. ...Plaintiff

Vs

M/s Parimala Agencies rep. by
1) B.Sarath babu S/o Late. B.Subramanyam, 44ys, Hindu, Business, shop No.3, Mayuri heights, King Market, Kunool.
2) Attuluri.Vijay Kumar S/o Ramaswamy. 40ys, Hindu, Business, shop No. 3, Mayuri heights now R/o H.No. 56-10F, Kondaiah gate, Kurnool. ...Defendants

SUMMONS TO DEFENDANTS

వాది తన ప్రాంసరు బాకీ రాబట్టు కొనుటకు మీపై దావా పై కోర్టులో దాఖలు చేసియున్నాడు. మీకు ఎలాంటి అభ్యంతరాలు వున్నచో పై కోర్టు ఎదుట 16-06-2023 వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(BY ORDER OF THE COURT)

వాయిదా తేది: 16-06-2023

T.ESWAR BABU,
Advocate for plaintiff
Kurnool.
Cell: 9440291045

IN THE COURT OF THE SPECIAL MOBILE MAGISTRATE: KURNOOL
I.A. 15/2023 IN O.S. 94/2023

K.Swathi. ...Petitioner

Vs

Attuluri.Vijay Kumar S/o Ramaswamy. 40ys, Hindu, Business, shop No. 3, Mayuri heights now R/o H.No. 56-10F, Kondaiah gate, Kurnool. ...Respondent No.2

NOTICE TO RESPONDENT NO.2

పై అర్జీదారులు మీపై దావా దాఖలు చేసి రెండవ రెస్పాండెంట్ యొక్క స్థిరాస్థిని జప్తికోరినది. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడమైనది. మీకు ఎలాంటి అభ్యంతరాలు వున్నచో పై కోర్టు ఎదుట 16-06-2023వ తేది ఉయదం 10 గంటలకు హాజరై తెలుపుకోనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(BY ORDER OF THE COURT)

వాయిదా తేది: 16-06-2023

T.ESWAR BABU,
Advocate for Petitioner,
Kurnool.
Cell: 9440291045

IN THE COURT OF THE SPECIAL MOBILE MAGISTRATE: KURNOOL
O.S. 109/2023

C.Satya Narayana. ...Plaintiff

Vs

M/s Parimala Agencies rep. by
1) Attuluri.Vijay Kumar S/o Ramaswamy. 40ys, Hindu, Business, shop No. 3, Mayuri heights now R/o H.No. 56-10F, Kondaiah gate, Kurnool.
2) Attuluri.Vinay Kumar S/o A.Ramaswamy, 39 ys, Hindu, Business, shop No. 3, Mayuri heights, King Market, Kurnool.
3) B.Sarath babu S/o Late. B.Subramanyam, 44ys, Hindu, Business, shop No.3, Mayuri heights, King Market, Kunool.
...Defendants

SUMMONS TO DEFENDANTS

వాది తన ప్రాంసరు బాకీ రాబట్టు కొనుటకు మీపై దావా పై కోర్టులో దాఖలు చేసియున్నాడు. మీకు ఎలాంటి అభ్యంతరాలు వున్నచో పై కోర్టు ఎదుట 16-06-2023 వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(BY ORDER OF THE COURT)

వాయిదా తేది: 16-06-2023

T.ESWAR BABU,
Advocate for plaintiff
Kurnool.
Cell: 9440291045

IN THE COURT OF THE Hon'ble II ADJ KURNOOL AT ADONI
IA No: 99/22 IN CFR 3865/22

Bet:
The Commissioner
Yemmiganur Muncipality. ...Appellant
AND
1. M/s. Integrated Institute of computer & Education Society, rept by its Managing Director K.Veera Raghavaiah
2.G.Md. Ali
3. S.Ranganna. ...Respondents.

ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయడం ఏమనగా నా యొక్క క్లైయింట్స్ పిటిషినర్/అపిలేంట్ ఆయిన మేము ఆదవాని II ADJ, Court, Adoni నందు I.A 99/22 IN CFR 3865/22 వేసినారు. ప్రతివాది అయిన నెం.3 ఎస్.రంగన్న గారు పై కోర్టు నందు మీరు హాజరుకై 04-05-2023 తేదీ ఉదయం 10-30 గంటలకు మీరు గాని మీ వకీలు గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల వాయిదా రోజు పైన తెలిపిన కేసు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడం అయినది.

(కోర్టు యొక్క ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 04-05-2023

M.K.GURU RAJA RAO,
Yemmiganur Municipal
Standing Counsel, Yemmiganur.

మహారాజశ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఐ.ఎ. నెం.892/2017
ఇన్ ఐ.ఎ. నెం.990/2016
ఓ.యస్. నెం.684/2000

యస్. వెంకటేశ్వర్లు.
...వాది/అర్జీదారు

-ఎదురి -

యస్. వెంకటరాముడు పోతి వారసులు వగైరా.
...ప్రతివాదులు/ రెస్పాండెంట్లు

1,2, రెస్పాండెంట్లకు (ఆర్డర్ 22 రూల్ 1,2 అండ్ 4 సి.పి.సి. మరియు రూల్ 28 అండ్ 29 సివిల్ రూల్స్ ప్రకారము)

నోటీసులు

1. యస్. మహేంద్ర మణి భర్త ఎస్. మల్లికార్జున,
2. యస్.టి.వెంకట సాయి తండ్రి లేటు ఎస్. మల్లికార్జున,
ఇద్దరు నివాసము. డోర్. నెం.65/83-సి, కోట, కర్నూలు.

పై నంబరు దావాలో వాది, 4వ ప్రతివాది అయినా యస్.మల్లికార్జున తండ్రి యస్. సి.లక్ష్మయ్య చనిపోయినందున అతనికీ పైన కనబరిచిన 1,2 రెస్పాండెంట్లు వారసులుగా చేర్చమని అర్జీదారు అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 1,2, రెస్పాండెంట్లు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 12-05- 2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 12-05-2023

బి.నాగలక్ష్మి రెడ్డి,
వాది/ అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. నెం.550/2020

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్, కర్నూలు.
...వాది

-ఎదురి -

పుల్లూరు మహబూబ్ బాషా మరియు ఇద్దరు.
...ప్రతివాదులు

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

పుల్లూరు హుస్సేన్ సాహెబ్ తండ్రి ఎస్. కరీం సాహెబ్, రీజనల్ ట్రైనింగ్ సెంటర్ (మేల్), డి.ఎం. మరియు హెచ్. ఓ.ఆఫీస్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాంపౌండ్, కర్నూలు.

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.4,26,556/-లు రాబటు కొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసినారు. సదరు దావాలో కోర్టు వారు రెండవ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారాను మీకు సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకోనందున ఇందుమూలంగా మీకు తెలియజేయడం మేమనగా మీ హాజరు నిమిత్తము పై తెలిపిన కోర్టులో తేదీ 03-05-2023వ తేదీ పగలు 10:30 గంటలకువాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని మీ తరఫు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మానించ బడునని తెలియజేయ డమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 03-05-2023

బి.అమరనాథ్,
వాదిపరం న్యాయవాది
కర్నూలు.

ముంచెత్తిన అకాల వర్షం

- నేల వాలిన వరి, మొక్కజొన్న పైర్లు
- కల్లాల్లో తడిసి ముద్దయిన మొక్కజొన్న ధాన్యం
- బనగానపల్లె మండలంలో నేల రాలిన మామిడి
- సంఘపట్నంలో కూలిన మట్టి మిద్దె

ప్రజాశక్తి-విలేకరులు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున ఉరుమురు, మెరుపులతో కూడిన కుండపోత వాన కురిసింది. దీంతో పలు పంటలు నీట మునిగాయి. కళ్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తడిసి పాడయ్యాయి. జిల్లాలోని 21 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా బనగానపల్లెలో మండలంలో 88 మిల్లీమీటర్లు, అత్యల్పంగా డోన్‌లో 0.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సరాసరిన 20.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బనగానపల్లె మండలంలో 562 ఎకరాల్లో వరి, 245 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. పగిడ్యాల మండలంలో ఆరబోసిన 200 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం తడిసిపోయింది. అవుకు మండలంలో 2200 ఎకరాల్లో వరిపైరు నీట మునిగింది. సంగపట్నంలో మట్టిమిద్దె కూలిపోయింది. ఎవరికీ ఏమీ కాలేదు. బేతంచర్ల మండలంలో 75.2, పాణ్యంలో 62.4, పగిడ్యాలలో 60.8, జూపాడుబంగ్లాలో 56.8, నందికొట్కూరులో 33.8, కొత్తపల్లెలో 33, గడివేములలో 30.2, ఆత్మకూరులో 27.8, అవుకులో 25.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మిడుతూరులో 24.2, వెలుగోడులో 14.8, నంద్యాలలో 14, బండి ఆత్మకూరులో 9.6, ప్యాపిలిలో 8.6, గోస్పాడులో 7.4, పాములపాడులో 5.6, కోవెలకుంట్లలో 2.8, శిరివెళ్లలో 2.6, శ్రీశైలంలో 2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

నేలరాలిన మామిడి .. మిర్చి, వరి, మొక్కజొన్న రైతులకు నష్టం

బనగానపల్లె : అకాల వర్షం రైతులను నట్టేట ముంచింది. బనగానపల్లె మండలంలో బుధవారం తెల్లవారుజామున 8.8 సెంటీమీటర్ల భారీ వర్షం కురిసింది. వర్షం, ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోవడంతో మామిడి రైతు తీవ్రంగా నష్టపోయాడు. కల్లాల్లో ఆరబోసిన ఎండుమిర్చి తడిచిపోయింది. పలు గ్రామాల్లో మామిడి, వరి, మొక్కజొన్న, మిర్చి పైర్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వరి సుమారుగా 562 ఎకరాలు, మొక్కజొన్న సుమారు 245 ఎకరాల్లో నష్టం జరిగినట్లుగా అంచనా వేశారు. పై అధికారులకు నివేదించామని, తదుపరి ఆదేశాల మేరకు పంట నష్టం నమోదు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

సంఘపట్నంలో కుప్పకూలిన మట్టి మిద్దె

అవుకు : అవుకు మండలంలో ఉదయం 6 గంటలకు ప్రారంభమైన వర్షం ఏకధాటిగా 9 గంటల వరకు కురవడంతో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. 25.2 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో మండలంలోని మెట్టుపల్లె, రామవరం, అవుకు, గుండ్ల సింగవరం గ్రామాల్లో సాగు చేసిన వరిపైరు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలో 2200 ఎకరాల్లో వరి పైరును సాగు చేశారని వ్యవసాయ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. చేతి కాడికి వచ్చిన పంట వర్షం దాటికి పూర్తిగా నేలకొరిగి పడిపోవడంతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సంఘపట్నం గ్రామంలో నాగరాజుకు చెందిన మట్టి మిద్దె కూలిపోయింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

అకాల వర్షంతో నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి : వ్యకాసం

బండి ఆత్మకూర్ : అకాలవర్షంతో నష్టపోయిన మండలంలోని సింగవరం, జిసి పాలెం, జి.లింగాపురం, నారాయణపురం, చిన్నదేవలాపురం గ్రామాల వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు, డేవిడ్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని సింగవరం గ్రామంలో అకాల వర్షానికి నేలివాలిన వరి పొలాలను వారు పరిశీలించారు. సొంత భూములు ఉన్న రైతులతో పాటు కౌలుకు తీసుకున్న రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పడిపోయిన వరి పొలాలను గుర్తించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వెంటనే చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చర్యలు చేపట్టాలని కోరారు.

తడిసిన మొక్కజొన్న ధాన్యం

పగిడ్యాల : పగిడ్యాల మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. రేయినక పగలనక కష్టపడి పంటలు పండిస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నాశనమై అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. రబీలో సాగు చేసిన పంటలు మొక్కజొన్న, ఎండుమిర్చి తడిసిపోయయి. తెల్లవారుజామున వర్షం రావడంతో రైతులు ఆరబోసిన పంటలను టార్పాలియన్లతో కప్పుకోలేక కళ్లెదుటే పండించిన పంట తడిసిపోతుంటే రైతుల బాధ వర్ణనాతీతం. మండలంలో రబీ సీజన్‌లో 1490 ఎకరాలలో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. వర్షానికి తడిసిన పంట నాణ్యత లోపించి ధర తక్కువకు అమ్మడపోతుందని, తీవ్రంగా నష్టం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి తడిసిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుకోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

బండి ఆత్మకూరు: నేలవాలిన వరిని పరిశీలిస్తున్న వ్యకాస నాయకులు

సంఘపట్నంలో కూలిన మట్టి మిద్దె

పగిడ్యాల : తడిసిన మొక్కజొన్న ధాన్యం

బాలికలదే పైచేయి

- ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల
- ప్రథమంలో 56.. ద్వితీయంలో 66 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలు గత నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం విడుదల చేశారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో 56 శాతం మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలకు సంబంధించి ఉమ్మడి జిల్లా 8వ స్థానంలో, రెండో సంవత్సరం ఫలితాలకు సంబంధించి పదో స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సర ఇంటర్మీడియట్ పరీక్షలకు 29,772 మంది విద్యార్థులు హాజరు కాగా 16,638 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సర పరీక్షలకు 14,480 మంది బాలురు హాజరుకాగా 7,170 మంది, 15,292 మంది బాలికలు హాజరుకాగా 9,468 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 50గా, బాలికల ఉత్తీర్ణత శాతం 62గా నమోదైంది. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 26,980 మంది విద్యార్థులు హాజరుకాగా 17,719 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,045 మంది బాలురు హాజరుకాగా 7,644 మంది, 13,935 మంది బాలికలు హాజరుకాగా 10,075 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 59గా, బాలికల ఉత్తీర్ణత శాతం 72గా నమోదైంది. విద్యార్థులు రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు సంబంధించి మే 6 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు ఆర్ఐఒ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలను మే 24 నుంచి జూన్ 1 వరకూ నిర్వహించనున్నారు.

గురుకుల కళాశాలల్లో ఉత్తీర్ణత ఇలా...

ప్రథమ సంవత్సరంలో ఎపి రెసిడెన్షియల్ కళాశాలలు జిల్లాలో రెండు ఉండగా సగటున 83.89 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా బనవాసి రెసిడెన్షియల్ కళాశాలలో 96.94 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు 14 ఉండగా వాటిలో 75.11 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా కర్నూలు బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ కళాశాలలో 95.15 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మూడు ఉండగా 62.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా శ్రీశైలం గిరిజన సంక్షేమ కళాశాలలో 86.54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బిసి రెసిడెన్షియల్ కళాశాలలు రెండు ఉండగా 91.98 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా నెరవాడ బిసి రెసిడెన్షియల్ కళాశాలలో 94.06 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ప్రథమ సంవత్సర ఫలితాలు ఇలా..

బాలుర హాజరు	14,480
ఉత్తీర్ణత	7,170
ఉత్తీర్ణత శాతం	50
బాలికల హాజరు	15,292
ఉత్తీర్ణత	9,468
ఉత్తీర్ణత శాతం	62
మొత్తం హాజరు	29,772
మొత్తం ఉత్తీర్ణత	16,638
ఉత్తీర్ణత శాతం	56

ద్వితీయ సంవత్సర ఫలితాలు ఇలా..

బాలుర హాజరు	13,045
ఉత్తీర్ణత	7,644
ఉత్తీర్ణత శాతం	59
బాలికల హాజరు	13,935
ఉత్తీర్ణత	10,075
ఉత్తీర్ణత శాతం	72
మొత్తం హాజరు	26,980
మొత్తం ఉత్తీర్ణత	17,719
ఉత్తీర్ణత శాతం	66

ప్రతి రోజూ సచివాలయంలో స్పందన : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సాధిక్ నగర్ 29వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని, పరిష్కారం చూపకపోతే మళ్లీ రీ ఓపెన్ అవుతాయన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్ఓ అంకిరెడ్డి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మూడవ మహాసభలో మూడో బుధవారం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా అరదేశి నిరంజన్, అధ్యక్షులు డక్క కుమార్, ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్, కుందారపు దినేష్ కుమార్, సయ్యద్ ఇర్ఫాన, సహాయ కార్యదర్శులు అశోక్, పల్లె కిరణ్, బత్తిని ప్రతాప్, ట్రెజరర్ గడ్డం ఓబులేసు, కమిటీ సభ్యులు కిషోర్, శివ, సునీల్, శేషాద్రి నాయుడు, హరివర్ధన్, ప్రేమ్,రమణ, శ్రీహరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ.నిరంజన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు బలమైన విద్యార్థి సంఘం చాలా అవసరమన్నారు. గతంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యల పరిష్కారానికి, మండల స్థాయిలో నూతన కళాశాలల ఏర్పాటు కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఆందోళన నిర్వహించి సాధించినట్లు చెప్పారు. ముమ్మందు కూడా విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపడతామని తెలిపారు.

అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ సభ్యులు

'జగనన్న వసతి దీవెన' రూ. 33.83 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉన్నత విద్యకు ప్రోత్సాహమిస్తూ జగనన్న వసతి దీవెన కింద జిల్లాలో 35,447 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 33.83 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పలలో జరిగిన బహిరంగ వేదిక నుంచి జగనన్న వసతి దీవెన పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 9,55,662 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.912.71 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, బిసి సంక్షేమ అధికారి లక్ష్మీదేవి, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాల్లో ఐటిఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 6,036 మంది విద్యార్థుల తల్లులకు రు.5,84,02,500, బనగానపల్లిలో 6,453 మందికి రు.6,12,45,000, డోన్‌లో 5,152 మందికి రు.4,85,60,000, నందికొట్కూర్‌లో 5,326 మందికి రూ.5,07,07,500, నంద్యాలలో 6,066 మందికి రూ.5,83,05,000, పాణ్యంలో 1800 మందికి రూ.1,70,52,500, శ్రీశైలంలో 4,614 మందికి రూ.4,40,50,000 తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు విద్యార్థులు, విద్యార్థుల తల్లులకు మెగా చెక్కును అందజేశారు.

లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తదితరులు

మోడీని సాగనంపాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - బేతంచెర్ల

దేశ ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు గద్దె దింపి సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ కోరారు. 'మతోన్మాది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం–దేశాన్ని కాపాడుకుందాం' నినాదంతో చేపట్టిన ప్రచార భేరి పాదయాత్ర ముగింపు సభ స్థానిక పాత బస్టాండ్‌లోని భారత బేకరీ సమీపంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు బేతంచెర్లలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు మండల కార్యదర్శి ఆర్.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రచార భేరి ముంగిపు సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు లేకుండా చేసిందన్నారు. ఫలితంగా కోట్ల జనాభా కనీసం మూడు పూటలా తినలేని పరిస్థితి ఉందని తెలిపారు. గతంలో బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర రూ.400 ఉండేదని, ప్రస్తుతం 1200 రూపాయలు అయిందన్నారు. దీనికి కారణం మోడీ ప్రభుత్వ విధానాలే అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నతో సహా వ్యవసాయాన్ని కార్పొరేట్ల చెప్పుచేతల్లో పెట్టారని చెప్పారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెట్టడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా కులమతాల మధ్య, ప్రాంతాల మధ్య ప్రజలకు చిచ్చుపెట్టి పాలన కొనసాగిస్తున్న మతోన్మాద నిరంకుశ పరిపాలనకు స్వస్తి పలకడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి గద్దె దింపడానికి సిద్ధం కావాలన్నారు. బహిరంగ సభకు ముందు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు ఆధ్వర్యంలో ఆలపించిన గేయాలు, నృత్య రూప ప్రదర్శనలు ప్రజలను అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, నాయకులు ఎస్.రహమతుల్లా, ఎస్‌కె.భాష, నాగేష్, నాగలక్ష్మి, గుల్జార్‌బీ, వెంకటలక్ష్మి, రాజబాబు, వెంకటరమణ, మల్లికార్జున, రంగాపురం, తిమ్మయ్య, డబ్బాల హుస్సేన్, రామసుబ్బయ్య, కడియాల లచ్చుమ్మ, బాలమ్మ, అంకాలు, నాగరాజు, మద్దిలేటి, స్వామి నాయుడు, శ్రీనివాసులు, గఫూర్, రామచంద్రుడు, విజయమని, అనూష, శ్రీదేవి, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

న్యాయమూర్తికి ఘన సన్మానం

ప్రజాశక్తి - డోన్

కర్నూల్‌లోని ఎక్సైజ్ కోర్టుకు బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్‌ను డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి యస్.తంగమని, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.హనీషాలు హాజరై మాట్లాడారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్ డోన్‌కు సబ్ కోర్టు తీసుకురావడంలో, సబ్ కోర్టు నూతన భవనంకు హైకోర్టు వారి పర్మిషన్‌కు విశేష కృషి చేశారని కొనియాడారు. డోన్ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్ సేవలు అందించినందుకు న్యాయవాదులు అందరూ కలిసి ఘనంగా పూల మాలలతో, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎపిపి విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, సెక్రటరీ శేష శయన రావు, జాయింట్ సెక్రటరీ బి.బాలరంగడు, ట్రెజరర్ శ్రీనివాసులు, మహిళ న్యాయవాదుల ప్రతినిధి మీనిగ కుమారి, న్యాయవాదులు లక్ష్మీ శెట్టి కృష్ణ ప్రసాద్, ఎం.గోపాల్ రెడ్డి, కోట్ల హరిచంద్ర రెడ్డి, ఎం.నాగ భూషణంరెడ్డి, ఎస్.జబివుల్లా, కె.శ్రీనివాసులు, అలా మల్లికార్జునరెడ్డి, ఖాసీంసాహెబ్, యోగానంద రెడ్డి, భాస్కర్ నాయుడు, రామ లింగయ్య, కల్లా మహేశ్వర్ రెడ్డి, ఆంజనేయులుగౌడ్, వేణుగోపాల్ గౌడ్, భాస్కర్, హరుణ్, కానాల మహేష్, విశ్వనాథ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్.జబివుల్లా, ఎస్.నజీర్‌అహ్మద్, టి.కృష్ణమూర్తి, ధనుంజయరెడ్డి, కోట్ల సత్యనారాయణ రెడ్డి, కోట్ల రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వేణుగోపాల్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - బనగానపల్లె

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా గాదంశెట్టి వేణుగోపాల్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా పట్టణంలోని ఆర్యవైశ్య భవనం నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వరకు ఆర్యవైశ్యులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులుగా గాదంశెట్టి వేణుగోపాల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు ఐకమత్యంతో అన్ని రంగాల్లో రాణించా లన్నారు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షులు పిఎస్ఎస్.నారాయణ, నాయకులు శ్రీరామ సుబ్రహ్మణ్యం, నూకల విజయ్ కుమార్, నల్లగట్ల వెంకటేశ్వర్లు, జక్కా నాగరాజు, డి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న గాదంశెట్టి వేణుగోపాల్

ఇంటర్ ఫలితాల్లో 'కెవి సుబ్బారెడ్డి' విజయభేరి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో రూప 982 మార్కులు సాధించింది. ఎంపిసిలో పావన శ్రీ 979, సిఇసిలో రాజేశ్వరి 957, హెచ్ఈసిలో ఉత్తమ్ సింగ్ 927 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో బైపిసిలో రషీదా420/440, ఎంపిసిలో అశ్విని 454/470, సిఇసిలో అబ్దుల్ రషీద్ 439/500, హెచ్ఈసిలో అషేధిని నాయక్ 440 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 81 శాతం, మొదటి సంవత్స రంలో 72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు.

కె.రూప

పావనశ్రీ

ఉత్తమ్ సింగ్

రాజేశ్వరి

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా వెంకట్రామయ్య

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

డీఎస్పీ వెంకట రామయ్య (ఫైల్)

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా వెంకటరామయ్యను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డిఎస్పిలను బదిలీ చేస్తూ వారికి నూతన పోస్టింగ్‌లను ఇస్తూ రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో భాగంగానే ఆళ్లగడ్డ డిఎస్పీ ఐ.సుధాకర్ రెడ్డిని తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా బదిలీ చేశారు. కర్నూలు దిశా డిఎస్పీ బి.వెంకటరామయ్యను ఆళ్లగడ్డకు నియమిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. గతంలో వెంకటరామయ్య ఆళ్లగడ్డలో సీఐగా పని చేశారు. త్వరలోనే ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టనున్నారు.

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని నక్కలదిన్నె గ్రామానికి చెందిన దస్తగిరమ్మ (20) కడుపు నొప్పి తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి బుధవారం తెలిపారు. ఎఎస్ఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన హుస్సేనప్ప కుమార్తె దస్తగిరమ్మకు గత కొన్ని రోజుల నుంచి కడుపు నొప్పి ఎక్కువగా ఉండడంతో బాధ భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో గొంతుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శ్రీశైలంలో పరంజ ఏర్పాటు

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల దేవస్థానంలోని విమాన గోపురాలకు కుంభాభిషేకం నిర్వహించేందుకు పరంజ ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న బుధవారం తెలిపారు. ఇఒ మాట్లాడుతూ మే 25 నుండి 31వ తేదీ వరకు కుంభాభిషేకం మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏర్పాట్లలో భాగంగా పరంజను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామంలో చాగలమర్రి వాసవీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బుధవారం కంపచెట్ల తొలగింపు చేపట్టారు. గ్రామం నుంచి కదిరిపురం తండాకు వెళ్ళే పొలాల రస్తాకు ఇరువైపులా కంప చెట్లను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాబుద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మహేశ్వరయ్య, వాసవీ విద్యా సమాజం అధ్యక్షులు మదళ్లపల్లె సత్యనారాయణ, సభ్యులు పుల్లారెడ్డి, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను బుధవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఆలయ రాజగోపురం వద్దకు రాగానే ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ముందుగా స్వామివారిని, ఆ తర్వాత అమ్మ వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జిందాల్ దత్తత గ్రామాలకు ట్రాక్టర్ల పంపిణీ

ప్రజాశక్తి - గడివేముల

జిందాల్ దత్తత గ్రామాలైన బుజునూర్, బిలకలగూడూరు గ్రామ పంచాయతీలకు తడి, పొడి చెత్త సేకరించడానికి ట్రాక్టర్లను జిందాల్ ప్లాంట్ హెడ్ నవనీత్, సిఎంఒ వంశీధరరెడ్డి, సిఇఒ నీలేశ్వర్ నార్వెలు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిందాల్ యాజమాన్యం మాట్లాడుతూ దత్తత గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ యాజమాన్యానికి గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. బిలకలగూడూరు గ్రామ ప్రజలకు ఇండ్ల స్థలాలు, నిర్మాణంకు రెండు ఎకరాలు స్థలం ఇవ్వాలని ఎమ్మెల్యే జిందాల్ సిబ్బందిని కోరారు. బుజునూరు గ్రామంలోని ప్రభుత్వపాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్‌కు 25సెంట్ల స్థలం కావాలని కోరారు. ఎస్ఆర్బిసి బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న బుజునూరు గ్రామ ప్రజలకు బ్రిడ్జి నిర్మాణం కోసం సిఎం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కార్యక్రమంలో బుజునూరు సర్పంచి రాములమ్మ, జడ్పిటిసి ఆర్బీ చంద్రశేఖర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు శివరామిరెడ్డి, రఘుమాధవ్ రెడ్డి, జిందాల్ సిబ్బంది సిఎస్ఆర్ మేనేజర్ రవికుమార్, భాస్కర్, విజయలక్ష్మి, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ఆటోనగర్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రూ.24 లక్షల వ్యయంతో నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కును ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా కుటుంబ సభ్యులు సేద తీరేలా అన్ని సౌకర్యాలతో పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నేటి నుండి ఈ పార్కును స్థానిక ప్రాంతవాసులకు అంకితం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులు జాకీర్, జాకీర్ హుస్సేన్, బాషిద్, వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

భూములు చూపకపోతే ఆందోళన ఉధృతం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మిడుతూరు మండల కేంద్రంలోని 46 దళిత, బిసి కుటుంబాలకు అలుగునూరు పొలిమేరలో 1996లో ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలకు భూములు వెంటనే చూపాలని, లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు అధికారులను హెచ్చరించారు. బుధవారం మిడుతూరులోని తహశీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిసిలు, దళితులు చేపటిటన రిలే నిరాహార దీక్షలు రెండోరోజు బుధవారం కొనసాగాయి. ఈ దీక్షలకు వ్యకాసం మండల అధ్యక్షుడు టి.ఓబులేసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలుగునూరు పొలిమేరలో 1996లో దళితులకు, బిసిలకు ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలపై క్రాప్ లోన్ పంట రుణాలు కూడా తెచ్చుకున్నారని, సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు కూడా ఇస్తున్నారని తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలకు భూములు చూపించాలని గత 27 సంవత్సరాలుగా అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా మాయమాటలతో కాలయాపన చేస్తున్నారే తప్ప చూపడం లేదన్నారు. అధికారులు కాలయాపన చేస్తే ఆందోళన తీవ్రతం చేస్తామని, భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. గత పాలకులు దళితుల ఓట్ల కోసం పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి భూములు చూపకపోవడం అన్యాయమని అన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే పేరుతో సంవత్సరాల తరబడి కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే భూములు చూపాలని డిమాండ్ చేశారు. రెండో రోజు దీక్షలో జయలక్ష్మి, లింగమ్మ, రాణమ్మ తదితరులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.ఫకీర్ సాహెబ్, స్థానికులు సుజ్ఞానం, తిరుపతయ్య, జయరాముడు, సురేష్, సుంకన్న, రవణమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులుఎం.నాగేశ్వరరావు

వైసిపి పాలనలో ప్రజలపై భారాలు

- టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర ధరలు పెరగడంతో పాటు భారాలు వేయడంతో సామాన్య ప్రజలు బతకడమే కష్టంగా మారిందని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని 26వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజల పరిస్థితి అంధకారంగా ఉందన్నారు. నిరుద్యోగ యువత రోజు రోజుకు ఉపాధి అవకాశాలు లేక పెరిగిపోతుందన్నారు. పన్నుల రూపంలో ప్రజలను పట్టిపీడిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం వార్డులో ప్రజల వద్దకు వెళ్ళి అధికార పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను వివరిస్తూ వారి సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి డోన్ నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, అధికార ప్రతినిధి విజయ్ భట్, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, లారీల భాష, టైలర్ ఖాజా, కరివేపాకు శ్రీరాములు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, మెట్ట మద్దయ్య, తెలుగుయువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, చికెన్ రాజు, పట్టణ బిసి కమిటీ నాయకులు ధను, నాయకులు నీలం ప్రభాకర్, కేబుల్ మురళీ, మెకానిక్ భాష, డాన్ శీను, వార్డు నాయకులు అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, పాలరాజు, మునిస్వామి, జయరాముడు, కవీశ్వరుడు, శంకర్ గౌడ్, పుల్లయ్య గౌడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టిడిపి డోన్ నియోజకవర్గ

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీలో 21, 22వ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్బన్ కాలనీ ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సిసి రోడ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే అధికారులను పిలిచి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజగోపాల్, కో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, బోయ లక్ష్మమ్మ, బోయ పార్వతి, పాణ్యం పార్వతి, రంగస్వామి, ప్రకాష్ రావు, సుల్తాన్, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ నూర్, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రావు, తాసిల్దార్ ప్రకాష్ రావు, ఏవో విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ కుమారి, నాగేశ్వరి, మెప్మా అధికారినిలు హుస్సేన్ బి, విజయభారతి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండలంలోని పట్టణ, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి బుగ్గన నాగభూషణ్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం ఆర్ బుక్కాపురం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంగన్న, ఎంఈఓ సోమశేఖర్, మునీశ్వర్ రెడ్డి, గోరమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, ఎం.ఎద్దులన్న, తిరుమలేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాముడు, శ్రీరాములు, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కానిస్టేబుల్ కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో కానిస్టేబుళ్లు పి.అల్లాబకాష్, వై.రామకృష్ణలు విది నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి అడిషనల్ కార్పస్ ఫండ్ కింద ఒకొక్క కుటుంబానికి రూ. 1 లక్ష చెక్కులను జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు వారు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఏదైనా సహాయం కావాలంటే తనకు ఫోన్ చేసి, లేదా నేరుగా సంప్రదించి సహాయం పొందాలని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, డోన్ డిఎస్‌పి వై.శ్రీనివాసరెడ్డి, అడిషనల్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జిల్లా ఎస్‌పి

సమిష్టి కృషితోనే అవార్డులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

సర్పంచి, గ్రామ సచివాలయం సిబ్బంది సమిష్టి కృషితోనే ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు వచ్చాయని ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన సర్పంచులు, కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ శివ రామయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలకు ఉత్తమ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డులు రావడంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులను, గ్రామపంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ఐదు ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నిక కావడానికి, రాష్ట్ర గ్రామపంచాయతీ అవార్డు రావడానికి ఎంపీడీవో కృషి ఎనలేనిదని అన్నారు. సిఎం సహాయ సహకారాలతోనే బనగానపల్లె పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని రూ.24 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు. జిఎం టాకీస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన రహదారిని రూ. 8 కోట్లతో వెడల్పు కార్యక్రమం చేపట్టామన్నారు. పట్టణంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా టిడిపి నాయకులు అభివృద్ధి జరగడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో బనగానపల్లె నియోజకవర్గం అన్ని విధాలా అభివద్ధి చెందుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో బనగానపల్లె వైసిపి అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, కుర్ని సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెటికల శ్యామలాదేవి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, జెడ్పిటీసీ సుబ్బ లక్ష్మమ్మ, ఎంపిపి మానసవీణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవెనమ్మ, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి, పట్టణ మేజర్ గ్రామపంచాయతీ ఈసారి ఎల్లమ్మ, పలుకూరు సర్పంచ్ కోనేటి సుమలత, ఇల్లూరు కొత్తపేట సర్పంచ్ గోగుల రమణ, రామ కృష్ణాపురం సర్పంచ్ లక్ష్మి దేవి, మైనార్టీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్ అత్తార్ జాహిద్ హుస్సేన్, నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి ఎర్రగుడి సుబ్బారెడ్డి, కుమ్మరి సురేష్, గ్రామ సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇల్లూరు కొత్తపేట సర్పంచిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కార్యాలయాల ముందు నిలిచిన వర్షపు నీరు

- లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ అధికారులు, సిబ్బంది

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాలలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ అకాల వర్షానికి ప్రభుత్వ కార్యాలయాల ముందు వర్షపు నీరు నిల్వ ఉండిపోయింది. నిలిచిపోయింది. దీంతో అధికారులు కార్యాలయంలోకి వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పగిడ్యాల మండలంలో 60.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఎంఆర్‌సి, భవిత కార్యాలయం, వెలుగు, ఉపాధి, వ్యవసాయ కార్యాలయాలు, గ్రంధాలయం ఆవరణంలో వర్షపు నీరు భారీగా నిలిచింది. అదికారులు, సిబ్బంది, సమస్యలపై వినతులు అందజేసేందుకు వచ్చిన ప్రజలు కార్యాలయంలోనికి వెళ్లేందుకు నానా అవస్తలు పడ్డారు. నీరు ఇంకి పోయేంతవరకు అధికారులు, సిబ్బంది చెట్ల కింద, ఇతర కార్యాలయలలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంఆర్‌సి, భవిత కార్యాలయల ముందు కల్వర్టు, డ్రైయినేజీ కాల్వ లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడల్లా కార్యాలయ ఆవరణంలో నీరు చేరి నిల్వ ఉంటోంది. దీంతో సంబంధిత అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిత భవనంలోకి ప్రతి బుధవారం మానసిక వికలాంగులకు, వికలాంగలకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారు. భవిత భవనం ముందు మోకాళ్ల లోతు వర్షపు నీరు నిల్వ ఉండడంతో మానసిక వికలాంగులు, వికలాంగుల తల్లిదండ్రులు భవనంలోనికి రావడానిక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భవనాల ముందు కల్వర్టు, డ్రైయినేజీలు ఏర్పాటు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎంఆర్‌సి కార్యాలయం ముందు నిలిచిన వర్షపు నీరు

నేడు ప్రచార భేరి ముగింపు సభ

-జయప్రదం చేయండి : సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల

సిపిఎం, సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఈ నెల 14 నుండి ప్రారంభమైన ప్రచార భేరి (పాదయాత్ర) నేడు ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి.సోమన్న, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా, కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాలలో ఈ నెల 14 నుండి గడపగడపకు తిరిగి బిజెపి ప్రభుత్వ పని తీరును ఎండగట్టామన్నారు. ప్రచార భేరి ముగింపు సందర్భంగా నేడు సాయంత్రం 5 గంటలకు జరిగే సభలో నంద్యాల పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

అభివృద్ధి పనులను పూర్తి చేయండి

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

డోన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, అధికారులకు సూచించారు. బుధవారం అమరావతిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన కార్యాలయంలో డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డోన్‌లో జరుగుతున్న అభివద్ధి కార్యమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని వచ్చే నెల 20వ తేది లోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేస్తామని తెలిపామన్నారు. డోన్ పట్టణ అభివృద్ధికి రూ. 6 కోట్ల 40 లక్షలు పైప్‌లైన్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు స్పెషల్ గ్రాంట్ కింద కేటాయించినందుకు ఆర్థిక శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, అధికారులతో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

మట్టిలో మాణిక్యం 'అమీనా బీ'

- 430 మార్కులతో కస్తూరిభా కళాశాల టాపర్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

దూదేకుల అమీనాబీ

నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన నిరుపేద దూదేకుల కాశీం, కమాల్ బి కుమార్తె అమీనాబి సిరివెళ్ల కస్తూరి భా బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి ఫలితాలలో 430 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అమీనా బి కళాశాల టాపర్‌గా రావడంతో తల్లిదండ్రుల ఆనందం అవధులు దాటాయి. కళాశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి విద్యార్థులు, స్నేహితులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు. తండ్రి దూదేకుల కాశీం మొదటి నుండి కూతురిని ప్రభుత్వ స్కూల్‌లో చదివిస్తూ, పదవ తరగతిలో స్కూల్ సెకండ్‌గా, ఇప్పుడు అదే కాలేజీలో ఫస్ట్ రావడం చాలా సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామం వద్ద ఆగి వున్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలు.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన విజయకుమార్ హైదరాబాదులో స్థిరపడి మెడికల్ రెప్‌గా పని చేస్తున్నాడు. సొంత గ్రామంలో దేవర ముగించుకుని కారులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామం వద్దకు రాగానే తెల్లవారుజామున 2.30 గంటలకు ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతని భార్య పుష్పవతి(28) అక్కడికక్కడే మృతి చెందింది. అతనికి, కుమారుడికి, కుమార్తెకు గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ రాకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.4.43 కోట్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు గడచిన 32 రోజులలో భక్తులు హుండీలలో చెల్లించుకున్న కానుకలను బుధవారం కళ్యాణ మండపంలో లెక్కించారు. ఈ లెక్కింపులో నగదు రూ.4 కోట్ల 43 లక్షల 53 వేల 163 లభించింది. అలాగే బంగారం 360 గ్రాముల 500 మిల్లి గ్రాములు, వెండి 12 కేజీల 625 గ్రాములు, విదేశీ కరెన్సీలు యూఎస్ఏ డాలర్లు 2920, ఇంగ్లాండ్ పౌండ్లు 310, న్యూజిలాండ్ డాలర్లు 770, ఆస్ట్రేలియా డాలర్లు 10, థాయిలాండ్ కరెన్సీ 3900, యూఏఈ దిరహంస 40, సౌదీ రియాల్స్ 5, కెనడా డాలర్లు 35, మలేషియా రింగ్స్ 70, ఓమర్ బైసా 200, యూరో 110 హుండీలో లభించాయి. హుండీ కానుకల లెక్కింపు సిసి కెమెరాల నిఘా మధ్య లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి

యువగళంతో వైసిపిలో వణుకు : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నారా లోకేష్ యువగళం పాదయాత్ర దగ్గరకు వచ్చే కొద్దీ వైసిపీ ఎమ్మెల్యేలలో వణుకు పుడుతోందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ కాలేజీ దగ్గర నారా లోకేష్ సెల్ఫీ దిగాలని ఎమ్మెల్యే శిల్పా రవి ఛాలెంజ్ చేయడం తగదన్నారు. ఒక వేళ నారా లోకేష్ సెల్ఫీ దిగితే మీ భూములు సెల్ఫీలో పడకుండా చూసుకోవాలని ఛలోక్తులు వదిలారు. కేవలం మీ భూములకు విలువ పెంచుకోవడానికే ఆర్ఏఆర్ఎస్ భూముల్లో మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నారు తప్పా మరొకటి కాదన్నారు. టిడిపి నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుడు ప్రచారం చేయడం ఎమ్మెల్యే మానుకోవాలని హితవు పలికారు. నంద్యాలలో అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్న ఎమ్మెల్యే ఆటో నగర్‌లో ఇళ్ల పట్టాలు తీసుకున్న పేదల దగ్గరికి వచ్చి సెల్ఫీ దిగుతారా అని ఆయన సవాల్ విసిరారు. అలాగే జమ్ములమడుగు–నంద్యాల హైవే రోడ్డుకు సంబంధించి ఎమ్మెల్యేకు సంబంధం లేదని శిల్పా పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సర్వే పనులు చేసేది సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, జెసి నంద్యాలకు సంబంధించిన వారేనన్నారు. నేషనల్ హైవే సంబంధించి కూడా వారి లబ్ధి కోసమే చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో కౌన్సిలర్ మాబు వలి, టిడిపి నాయకులు చలపతి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా, మదరసా నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని అయ్యవారి కోడూరు గ్రామంలో బుధవారం గతంలో ఉర్దూ స్కూల్ ఉన్న స్థలంలో మదరసా, షాదీ ఖానా నిర్మాణానికి మస్జిద్ కమిటీ ప్రెసిడెంట్ హుస్సేన్‌సా, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ ఖాన్‌లు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం ప్రజల సౌకర్యం కోసం షాదీఖానా, మదర్సా నిర్మాణం దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా షాధీఖానా, మదరసా నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న దృశ్యం